# దీక్షిత
దిన పత్రిక

హైదరాబాద్
31-5-2025
వెల: రూ.5/-
పేజీలు: 4
సంపుటి: 1
సంచిక: 183

ఎడిటర్ : సందీప్ వెల్మూరి  ప్రచురణ: హైదరాబాద్, రంగారెడ్డి , మెదక్




3లో

## డాడీ.. డాటర్, సిస్టర్.. బ్రదర్: కవిత వ్యవహారంపై స్పందించిన కిషన్ రెడ్డి


దీక్షిత
దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక
దీక్షిత కి తెలంగాణ రాష్ట్రంలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా ఇంచార్జ్‌లు కావలెను.
హైదరాబాద్, జగిత్యాల, అదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామరెడ్డి, కరీం నగర్, కొమరం భీం, మోహబూబ్ నగర్, మంచిర్యాల, మెదక్, మూలుగు, నిర్మాల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాధాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్,
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన తెలుగు భాషపై ప్రావీణ్యం జిల్లాలో టీం ను నడిపిన అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ క్రింది నెంబర్ లో సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి:
+91 7416860207


# 15 శాతం వృద్ధి రేటే మా లక్ష్యం




- గ్లోబల్ లీడర్‌షిప్ కేంద్రమూ పెడుతున్నాం
- పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి
- టీసీఎస్, ఐబీఎం, ఎల్అండ్‌టీ భాగస్వాములు
- వచ్చే 22 ఏళ్లకు ఇప్పుడే ప్రణాళికలు
- తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేర్చాలన్నదే మా విజన్
- గ్రీన్ ఎనర్జీలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల సాధన టార్గెట్
- సీమలో హైటెక్ పారిశ్రామిక కారిడార్

2లో



# పార్టీని కాపాడుకోవాలనే కేసీఆర్‌కు లేఖ


- పొత్తు ప్రతిపాదనను గట్టిగా వ్యతిరేకిస్తా
- అవకాశం వచ్చినా నాన్నను కలవలేక పోయా
- ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం దుశ్చర్యలు
- ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల మృతదేహాన్ని ఇచ్చే సంస్కారం లేని పార్టీ బీజేపీ
- కాంగ్రెస్ దళిత వ్యతిరేకి.. రేవంత్‌రెడ్డి కూడా..
- అందువల్లే భట్టి, ఎంపీ వంశీలకు అవమానాలు
- మంచిర్యాలలో విలేకరులతో ఎమ్మెల్సీ కవిత
- ఆమె పర్యటనలో కనిపించని బీఆర్ఎస్ నేతలు

మంచిర్యాల: తనకంటూ ప్రత్యేక అజెండా ఏదీ లేదని, పెద్దాయనను(కేసీఆర్‌ను ఉద్దేశించి) ఎవరు ఏమన్నా ఊరుకునేది లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. శుక్రవారం మంచిర్యాలలో ఆమె మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఎన్నో ఆవేదనలు భరించలేక పార్టీని కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే పెద్దాయనకు లేఖ రాసినట్లు తెలిపారు. జాగృతి కమిటీలను వేస్తే రాద్ధాంతం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భాగ్యరెడ్డి వర్మ, పీవీ నర్సింహారావు వర్ధంతి కార్యక్రమాలను జాగృతి ఆధ్వర్యంలో చేశామని, అది కూడా బీఆర్ఎసను వ్యతిరేకించినట్లా అని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ అనుబంధ తెలంగాణ సింగరేణి బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్)లో కొత్త నాయకత్వాన్ని

- మిగతా 2వ పేజీలో

## జగన్ కు హాని కలిగే విధంగా మాట్లాడడం జరగదు: విజయసాయి

- గన్‌కు వ్యతిరేకంగా ఎక్కడా మాట్లాడలేదని విజయసాయిరెడ్డి స్పష్టీకరణ
- తిరుపతి, వైజాగ్‌లో వ్యాఖ్యలు చేశానన్నది అవాస్తవం అని వెల్లడి
- ప్రస్తుతం రాజకీయాల్లో లేను, ఏ పార్టీతోనూ శత్రుత్వం లేదని వివరణ
- కొన్ని మీడియా సంస్థల తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి



2లో




## బీఆర్ఎస్ హయాంలో అస్తవ్యస్త పాలన

- రేవంత్ పాలనలో సమస్యలు పరిష్కారం: తుమ్మల
- అధికారులు అవినీతికి దూరంగా ఉండాలి: ఉత్తమ్
- సన్నబియ్యంతో సర్కారుకు మంచిపేరు: కోమటిరెడ్డి

సూర్యాపేట(కలెక్టరేట్): బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. రాజకీయ, ఆర్థిక సమస్యలున్నప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అందరం కలిసి సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ధాన్యం కొనుగోళ్లు, వ్యవసాయం, భూభారతి, ఇరిగేషన్, ఇందిరమ్మ ఇళ్లపై నిర్వహించిన నల్లగొండ ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం

- మిగతా 2వ పేజీలో

## వాళ్లది ఆస్తులు, అధికారం, పదవుల కొట్లాట

- డాడీ-డాటర్.. సిస్టర్-బ్రదర్.. ఫ్యామిలీ డ్రామా
- అందులో మేం పాత్రధారులం కాబోము
- 'సిందూర్'పై బడేమియా రాహుల్ మాటలకు ఛోటేమియా రేవంత్ వత్తాసు: కిషన్‌రెడ్డి

హైదరాబాద్: బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై కవిత డాడీ కేసీఆరే సమాధానం చెప్పాలని, ఆమె వాళ్ల డాడీనే ప్రశ్నించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం గురించి కవిత చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. పనికిరాని విషయాలపై



## ఉగ్రవాద విష సర్పాన్ని నలిపేస్తాం

**మన అమ్ములపొదిలో ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక బాణం**

**ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఉగ్రవాదులను శిక్షించాం: ప్రధాని మోదీ**

కారాకాట్/కాన్పూర్: ఉగ్రవాదం ఒక విష సర్పమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అది మరోసారి మనవైపు తల ఎత్తిచూస్తే, కలుగులోంచి బయటకు లాగి, కాలితో నలిపి చంపేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. పహల్గాం ఉగ్రవాద దాడి వెనుక ఉన్న కుట్రదారుల స్థావరాలను మన సైనిక దళాలు శిథిలాలుగా మార్చేశాయని చెప్పారు. మన అమ్ములపొదిలో ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక బాణం అని తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటం ఆగదని, ఆపే ప్రసక్తే లేదని పునరుద్ఘాటించారు. శుక్రవారం బిహార్‌లోని

- మిగతా 2వ పేజీలో

## వల్లభనేని వంశీని ఆసుపత్రికి తరలించిన పోలీసులు

- వైసీపీ నేత వల్లభనేని వంశీకి అనారోగ్యం
- శ్వాస సంబంధిత సమస్యలతో ఇబ్బంది
- విజయవాడ ఆయుష్ ఆసుపత్రిలో చికిత్సకు తరలింపు
- హైకోర్టు ఆదేశాల మేరకు వైద్య సేవలు

2లో

వైసీపీ నేత, పలు కేసులలో రిమాండ్ ఖైదీగా ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ గత కొన్నిరోజులుగా అస్వస్థతతో బాధపడుతున్నారు. దీంతో ఆయనను మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని ఆయుష్ ఆసుపత్రికి తరలించారు. కొంతకాలంగా శ్వాస సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన, వైద్య సహాయం కోసం విజ్ఞప్తి చేసుకున్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టును చైనా త్రీ గోర్జెస్ డ్యామ్‌తో పోల్చిన కేటీఆర్

**లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో కేటీఆర్ కీలక ప్రసంగం**

**బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ ప్రగతి ప్రపంచానికే ఆదర్శమని వ్యాఖ్య**

**సంపద సృష్టించి, అట్టడుగు వర్గాలకు పంచడమే తమ విధానమని వెల్లడి**

**కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల విజయాలను ప్రస్తావించిన కేటీఆర్**

**కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేశామన్న కేటీఆర్**

బలమైన నాయకత్వం, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే దృఢ సంకల్పం ఉంటే ఎంతటి ప్రగతినైనా సాధించవచ్చని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తమ తొమ్మిదేళ్ల పాలనా కాలంలో తెలంగాణ సాధించిన విజయాలు కేవలం దేశానికే పరిమితం కాకుండా, ప్రపంచ దేశాలకు సైతం ఒక నమూనాగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు.

# జగన్ కు హాని కలిగే విధంగా మాట్లాడడం జరగదు: విజయసాయి

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి తనపై వస్తున్న కొన్ని వార్తలను తీవ్రంగా ఖండించారు. జగన్ కు వ్యతిరేకంగా తాను తిరుపతి, విశాఖపట్నంలలో మాట్లాడినట్లు కొన్ని పత్రికలు, టీవీ ఛానళ్లు చేస్తున్న ప్రచారంలో ఎంతమాత్రం నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. "జగన్ గారికి వ్యతిరేకంగా నేను తిరుపతిలో, వైజాగ్ లో మాట్టాడినట్లు కొన్ని ఊరూ పేరూ లేని పత్రికలు, టీవీ చానళ్ళు చేస్తున్న ప్రచారం నా దృష్టికి వచ్చింది. జగన్ గారికి వ్యతిరేకంగా ఆఫ్ రికార్డ్ గానీ, ఆన్ రికార్డు గానీ నేను ఎక్కడా మాట్లాడలేదు. కోటరీ వల్ల, విభేదించి పార్టీ వదిలానే కానీ, జగన్ గారికి హాని కలిగే విధంగా ప్రవర్తించడం, మాట్లాడడం జరగదు. నేను రాజకీయాల్లో లేను. ఏ రాజకీయ పార్టీతో లేదా ఏ నాయకుడితో నాకు శత్రుత్వం లేదు. నేను ఏ విషయం మాట్లాడదలచుకున్నా మీడియా ముందు నేరుగా నిస్సంకోచంగా మాట్లాడతా. లేదా నా అధికారిక 'ఎక్స్' ద్వారా తెలియజేస్తా. తెరవెనుక బాగోతాలు, నటనలు, ప్రస్తావనలు ఉండవు. నా పేరిట అవాస్తవాలు ప్రచారం చేయటానికి ఉబలాటపడుతున్న వారు నల్ల కోట్లు వేసుకుని ఎలక్ట్రానిక్ మీడియాలో చేస్తున్న ప్రచారాలను, చెత్త పత్రికల్లో రాస్తున్న రాతలను నమ్మవద్దని కోరుతున్నాను" అంటూ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

# వల్లభనేని వంశీని ఆసుపత్రికి తరలించిన పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

వంశీ అభ్యర్థనను పరిశీలించిన హైకోర్టు, ఆయనకు విజయవాడలోని ఆయుష్ ఆసుపత్రిలో చికిత్స అందించేందుకు అనుమతి మంజూరు చేసింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు, విజయవాడ జిల్లా జైలు అధికారులు పోలీసుల సహాయంతో వంశీని ఆసుపత్రికి తరలించారు. ఆయనకు అవసరమైన వైద్య పరీక్షలు చేసి, చికిత్స అందించనున్నారు. అయితే, వల్లభనేని వంశీ ఆసుపత్రికి చేరుకున్న సమయంలో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వంశీని ఆసుపత్రి లోపలికి తీసుకెళుతున్న దృశ్యాలను చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధులకు, ఆసుపత్రి సిబ్బందికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

# వాళ్లది ఆస్తులు, అధికారం, పదవుల కొట్లాట

(మొదటి పేజీ తరువాయి)



తాను స్పందించబోనని.. ఆ వ్యాఖ్యలు చేసిన వాళ్లకు ఉన్న విలువ ఏంటని ప్రశ్నించారు. కవిత చేసిన ఆరోపణలు నేను విని జవాబు చెప్పాలా..? అని ప్రశ్నించారు. శుక్రవారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఓ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ అని, అందులోని డైరెక్టర్ల మధ్య ఆస్తులు, అధికారం, పదవుల కోట్లాటపై తాము ఎందుకు తలదూర్చాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వాళ్లది ఇంటి సమస్య అని, చాలా చిన్న అంశమని అన్నారు. కవిత వ్యవహారంపై బీజేపీ సహా ఏ రాజకీయ పార్టీ స్పందించాల్సిన అవసరం లేదని తెలిపారు. అది డాడీ%-% డాటర్, సిస్టర్%-%బ్రదర్ డ్రామా అని.. వాళ్ల ఫ్యామిలీ డ్రామాలో తాము సూత్రధారులం, పాత్రధారులం కాబోమని చెప్పారు. ఆ అంశం తెలంగాణ ప్రజలకు సంబంధం లేని విషయమనిఅన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆయన బావ రాబర్ట్‌వాద్రా, సీఎం రేవంత్‌రెడ్డి దేశ సైనికుల ధైర్యాన్ని, పరాక్రమాన్ని, పోరాటాన్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎంత మంది ఉగ్రవాదులు చనిపోయారో, పాకిస్తాన్‌పై మన సైనికులు ఎలా విరుచుకుపడ్డారో అడిగి ఉంటే దేశ ప్రజలు, సైనికులు సంతోషపడేవారని.. ఇవేమీ అడగకుండా ఎన్ని రాఫెల్ విమానాలు కూలిపోయాయో లెక్క చెప్పండి..? అని రాహుల్ అడగటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. తాము దాడులు జరపాలని నిర్ణయించిన తర్వాత రాత్రికి రాత్రే తమ వైమానిక స్థావరాలపై భారత్ సాయుధ దళాలు దాడులు జరిపాయని, పాకిస్థాన్ ప్రధాని ఒప్పుకున్నప్పటికీ, మన దేశ సైనిక సత్తాపై రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి వితండవాదం చేస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో బడేమియా రాహుల్ మాటలకు.. అక్కడ హైదరాబాద్‌లో ఛోటేమియా రేవంత్ వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్‌పై సీఎం రేవంత్ బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారని ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. ముఖ్యమంత్రి విమర్శలు పాకిస్థాన్ ఆరోపణలకు మద్దతు ఇచ్చేలా ఉన్నాయన్నారు. యుద్ధంలో రాఫెల్ విమానాలను కోల్పోయామని చేసిన వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. ప్రధాని మోదీపై ఉన్న అక్కసును సైన్యంపై వెళ్లగక్కారని లక్ష్మణ్ మండిపడ్డారు. దేశ భద్రతపై కాంగ్రెస్ నేతలు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి తలొగ్గి పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ పాటించారని, భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ వద్ద తాకట్టు పెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ చెల్లని రూపాయి: రఘునందన్‌రావు**

కేసీఆర్ కుటుంబం ప్రజల దృష్టిలో చెల్లని రూపాయిలా మారిపోయిందని, ఆ రూపాయికి బ్రాండింగ్ వేసుకునే ప్రయత్నం జరుగుతోందని ఎంపీ రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు. ఆస్తులు, కుటుంబం, పార్టీ పంచాయితీ, ఉంటే వారే తేల్చుకోవాలి తప్ప బీజేపీనీ వివాదంలోకి లాగొద్దని కవితకు విజ్ఞప్తి చేశారు. కవిత కొత్త పార్టీ పెడతారన్నది తనకున్న సమాచారం అని పునరుద్ఘాటించారు.

# పార్టీని కాపాడుకోవాలనే కేసీఆర్‌కు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసినప్పుడు కూడా పనికట్టుకొని విమర్శలు చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. తాను కేసీఆర్‌కు లేఖ రాయడం కొత్తేమీ కాదని, దానిని లీకు చేసినవారెవరో బయట పెట్టాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. లేఖలో ప్రస్తావించిన అంశాలు కొత్తవేమీ కాదని, ప్రజలు అనుకునేవేనని చెప్పారు. బీఆర్ఎసను బీజేపీలో విలీనం చేయడానికి తాను వ్యతిరేక మని, పార్టీ బీజేపీ వైపు చూడాల్సిన అవసరం లేదని అన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీలేవీ బాగుపడలేదని చెప్పారు. తాను జైల్లో ఉన్నప్పుడు బీఆర్ఎసను బీజేపీలో కలపాలనే అంశం ప్రస్తావనకు వస్తే అంగీకరించే ప్రసక్తే లేదని చెప్పానన్నారు. ఇప్పుడు ఆ ప్రయత్నం చేసినా వ్యతిరేకిస్తానని స్పష్టం చేశారు. కేసీఆర్‌ను వ్యక్తిగతంగా కలిసి అసలు విషయం చెప్పాలని ప్రయత్నం చేశానని, తండ్రిని కలిసే అవకాశం కూడా వచ్చిందని, వ్యక్తిగత కారణాల వల్ల కలువలేక పోయానని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు ఆపరేషన్ కగార్ పేరుతో దుశ్చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఇటీవల మరణించిన సీనియర్ జర్నలిస్టు ఎండీ మునీర్ కుటుంబ సభ్యులను కవిత పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, మునీర్ విప్లవోద్యమ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో, సమస్యలను ఎండగట్టడంలో ముందుండేవారన్నారు. మావోయిస్టు నేత నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌లో మరణిస్తే అంతిమ సంస్కారాల కోసం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని ఇచ్చే సంస్కారం కూడా లేని పార్టీ బీజేపీ అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేకులని ఆరోపించారు. సరస్వతీ నది పుష్కరాలకు పెద్దపల్లి ఎంపీ వంశీని ఆహ్వానించకుండా అవమానపరిచారన్నారు. యాదగిరి గుట్టలో రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులంతా పైన ఆసనాల్లో కూర్చుని, దళితుడైన డిప్యూటీ సీఎం భట్టిని కింది ఆసనాల్లో కూర్చోబెట్టి అవమానించారని వ్యాఖ్యానించారు. కవిత పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు గానీ, పార్టీ అనుబం?ధ తెలంగాణ సింగరేణి కార్మిక సంఘం(టీబీజీకెఎస్) నాయకులు కానీ ఎవరు కానరాలేదు. శ్రీరాంపూర్ నుంచి మొదలైన పర్యటన లక్షెట్టిపేట వరకు కొనసాగింది. కొందరు జాగృతి నాయకులు తప్ప బీఆర్ఎస్ నేతలు, అనుబంధ సంఘాల నాయకులు ఎవరు పాల్గొనక పోవడం గమనార్హం. కవిత పర్యటనలో ఎవరు పాల్గొనవద్దనే ఆదేశాలు ఉండడంతో వారంతా స్పందించలేదని ప్రచారం జరుగుతోంది. మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్‌తో పాటు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు కూడాకవిత పర్యటనకు దూరంగా ఉన్నారు. పలు కూడళ్లలో జాగృతి నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో కేటీఆర్ ఫొటో లేకపోవడం చర్చనీయాంశమైంది. గతంలోకవిత పర్యటన అంటే పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు పాల్గొనేవారు. తాజా పరిణామాలతో వారంతా మొఖం చాటేసినట్లు తెలుస్తోంది. మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల కార్యకర్తలు కూడాదూరంగా ఉన్నారు.

# 15 శాతం వృద్ధి రేటే మా లక్ష్యం

న్యూఢిల్లీ,: 'హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన నాకు ఇప్పుడు అమరావతి రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం వచ్చింది. గ్లోబల్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతున్నాం. ఇందులో పారిశ్రామికవేత్తలు కూడా భాగస్వాములు కావాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపిచ్చారు. శుక్రవారం ఢిల్లీలోని తాజ్ ప్యాలెసలో జరిగిన భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) వార్షిక వ్యాపార సదస్సు-2025లో 'ఆర్థికాభివృద్ధి-సుస్థిరత-ఆంధ్రప్రదేశ్ బ్లూప్రింట్' అనే అంశంపై జరిగిన ప్లీనరీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధి ఎజెండాను వారికి వివరించారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర విజన్‌ను సాకారం చేసేందుకు పారిశ్రామికవేత్తలు తరలిరావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ధీమా వ్యక్తంచేశారు. 2026 జనవరి నాటికి భారత్‌లో తొలి క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రాన్ని అమరావతిలో నెలకొల్పనున్నట్లు ప్రకటించారు. ఇందులో టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ కంపెనీలు పాలుపంచుకుంటున్నాయని తెలిపారు. భావి నేతలకు శిక్షణ ఇచ్చే ఉద్దేశంతో అమరావతిలోనే గ్లోబల్ లీడర్‌షిప్ కేంద్రాన్ని నెలకొల్పుతున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ఐసీఈ)-2024 విధానం కింద గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాయలసీమలో ఏడాదికి రూ.5 లక్షల కోట్లను ఆకర్షించే హైటెక్ పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పరుస్తున్నామని చెప్పారు. ఐటీ పరిజ్ఞానం క్రమంగా పరిపక్వమవుతూ నేడు ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సీసీటీవీ, డ్రోన్ల యుగానికి చేరుకున్నామని, రియల్ టైం డేటాను సమర్థంగా సమకూర్చుకుంటున్నామని తెలిపారు. బిల్ మిలిందా గేట్స్ సహకారంతో కుప్పంలో ఆరోగ్య సంరక్షణలో ఏఐని వినియోగిస్తున్నామని చెప్పారు. తనను అన్యాయంగా జైలుపాల్జేసినప్పుడు 80 దేశాల్లో సాంకేతిక వృత్తినిపుణులు నిరసన తెలిపారని ప్రస్తావించారు. ప్రపంచంలో భారత్‌ను ఆర్థిక శక్తిగా రూపుదిద్దేందుకు ప్రధాని మోదీ కృషిని.. తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనకాపల్లిలో రూ.1.43 లక్షల కోట్లతో



ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ, విశాఖపట్నంలో టీసీఎస్ వంటివి రాబోతున్నాయని సీఎం తెలిపారు. 'శ్రీసిటీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ భారీఎత్తున పెట్టబడులు పెడుతోంది. గూగుల్ వంటి ప్రఖ్యాత సంస్థలతో కూడా చర్చలు జరుపుతున్నాం. గ్రీన్‌ఎనర్జీలో భాగంగా విశాఖలో ఎన్టీపీసీ-ఎన్ రెడ్‌క్యాప్ రూ.1.85 లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతున్నాయి. కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుచేస్తున్నాం. లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకు హైటెక్ పారిశ్రామిక కారిడార్‌ను నెలకొల్పుతున్నాం. రక్షణ, ఉపగ్రహాలు, ఆటోమొబైళ్ల ఉత్పత్తిపై దృష్టి కేంద్రీకరించాం. రేవులు, విమానాశ్రయాలు, జలమార్గాలు, రహదారులను అనుసంధానం చేస్తున్నాం. పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)తో పాటు ప్రజల భాగస్వామ్యాన్నీ నెలకొల్పుతున్నాం. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో స్కిల్ డెవల్‌పమెంట్ కేంద్రాలు, పారిశ్రామిక పార్కులను ఏర్పరుస్తున్నాం. అరకు కాఫీ వంటి గ్లోబల్ బ్రాండ్‌లను ప్రోత్సహిస్తున్నాం. రాజధాని అమరావతి మొదటి దశను మూడేళ్లలోపే పూర్తిచేసి, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఏర్పాటు చేస్తాం. విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ప్రమోట్ చేస్తున్నాం. వచ్చే 22 ఏళ్లకు ఇప్పుడే ప్రణాళికలు చేస్తున్నాం. 15 శాతం వృద్ధి రేటు సాధించడమే మా లక్ష్యం. తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేర్చాలన్నదే మా విజన్' అని వివరించారు.దపాలనలో అత్యుత్తమ విధానాలు అవసరమని.. మంచి విధానాలు ఉంటే భారత్‌ను ఎవరూ చేరుకోలేరని చంద్రబాబు స్పష్టం చేశారు. 'ప్రస్తుతం ఉత్పత్తుల నాణ్యతపై మనం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. ప్రపంచస్థాయి ప్రమాణాలతో మన పరిశ్రమలు, ఐటీ ఉత్పత్తులు ఉంటేనే రాణించగలం. గతంలో ఎంటర్‌ప్రెన్యూర్స్ అంటే ఆంధ్రాప్రెన్యూర్స్ అనే పేరుంది. ఇప్పుడు భారత ప్రజలంటేనే ఎంటర్‌ప్రెన్యూర్ అనే పేరు వచ్చింది. సంపద సృష్టిలో స్టార్టప్ కంపెనీలు కీలకం. దీనికి అనుగుణంగా ఏపీలో విధానాలను రూపొందిస్తున్నాం' అని తెలిపారు.

ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై సమావేశంలో పలువురు అడిగారు. వారి ప్రశ్నలకు చంద్రబాబు సమాధానాలిచ్చారు. 'నైపుణ్యమున్న మానవ వనరులు మనకు చాలా అవసరం. నైపుణ్యాభివృద్ధి కోసం ఏపీలోనూ కొన్ని ఉత్తమ విద్యాసంస్థలు వస్తున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) కాలంలో స్మార్ట్ వర్క్ అనేదే కీలకం. బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో ఆరోగ్యం, వ్యవసాయంలాంటి అంశాలపై పనిచేస్తున్నాం. సాంకేతికత ఉంటేనే సరిపోదు దానిని క్షేత్రస్థాయిలో అమలుపరిస్తేనే ఫలితాలు వస్తాయి. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ లాంటివారి నుంచి ఆలోచనలను తీసుకుని నైపుణ్యాభివృద్ధి చేస్తున్నాం. సముద్రంలోకి వృధాగా పోయే 2 వేల టీఎంసీల నీటి నుంచి 200 టీఎంసీలను సద్వినియోగం చేసుకునేలా పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు తలపెట్టాం. వంశధార నుంచి పెన్నా వరకూ నదుల అనుసంధానం చేయాలని సంకల్పించాం. పర్యాటక రంగంలో వచ్చే ఐదేళ్లలో 50 వేల హోటల్ గదులు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అమరావతిలో వివిధ నిర్మాణాలు జరగాల్సి ఉంది. పీ-4-జీరో పావర్టీ వంటి కార్యక్రమాలతో ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేలా కృషి చేస్తున్నాం' అని తెలిపారు. చంద్రబాబు ప్రసంగం పూర్తికాగానే పారిశ్రామికవేత్తలందరూ లేచి నిలబడి చప్పట్లు కొట్టారు. సీఐఐ డీజీ చంద్రజిత్ బెనర్జీ, అధ్యక్షుడు సంజీవ్ పూరి ఆయన్ను సత్కరించారు.

# ఉగ్రవాద విష సర్పాన్ని నలిపేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కరాకాట్ పట్టణంలో రూ.48,520 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో రూ.47,600 కోట్ల విలువైన 15 మెగా అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు సర్టిఫికెట్లు, చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా రెండుచోట్లా బహిరంగ సభల్లో ప్రసంగించారు. గత నెలలో పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన మరుసటి రోజే బిహార్‌లోని మధుబని జిల్లాలో పర్యటించానని, ముష్కరులను కలలో కూడా ఊహించలేని రీతిలో శిక్షిస్తానంటూ ప్రజలకు మాట ఇచ్చానని గుర్తుచేశారు. ఆ మాట నిలబెట్టుకొని, మళ్లీ బిహార్‌లో అడుగు పెట్టానని పేర్కొన్నారు. మన ఆడబిడ్డలు ధరించే సిందూరం శక్తి ఏమిటో పాకిస్తాన్‌తోపాటు మొత్తం ప్రపంచం చూసిందన్నారు. ప్రధాని మోదీ ఇంకా ఏం చెప్పారంటే... "పాకిస్తాన్ సైన్యం రక్షణలో భద్రంగా ఉన్నట్లు ఉగ్రవాదులు భావించేవారు. కానీ, వారిపై దాడిచేసి మోకాళ్లపై నిలబెట్టాం. పాకిస్తాన్ వైమానిక స్థావరాలు, సైనిక కేంద్రాలను ధ్వంసం చేశాం. ఇది నవ భారతం. మన శక్తి ఏమిటో అందరికీ తెలుస్తోంది. ఉగ్రవాదులకు మరింత బాగా అర్థమవుతోంది. దేశ రక్షణ కోసం సరిహద్దు భద్రతా దళం(బీఎస్ఎఫ్) అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి. బిహార్‌లోని సరన్ జిల్లాకు చెందిన బీఎస్ఎఫ్ ఎస్ఐ మొహమ్మద్ ఇంతియాజ్ జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులపై పోరాడుతూ అమరుడయ్యాడు. బీఎస్ఎఫ్ జవాన్లు దేశమాత సేవలో తరిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ ఆయుధ బలాన్ని, మేక్ ఇన్ ఇండియా శక్తిని ప్రదర్శించాం. బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్తాన్ భూభాగంలోకి ప్రవేశించి, విధ్వంసం సృష్టించాయి. ఎనం కొడుతున్న దెబ్బలు తట్టుకోలేక యుద్ధం ఆపాలంటూ పాకిస్తాన్ వేడుకుంది. ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. అణు బాంబులకు భారత్ భయపడదు. శత్రువుల వద్దనున్న అణ్వాయుధాలను బట్టి నిర్ణయాలు తీసుకొనే రోజులు పోయాయి.

# బీఆర్ఎస్ హయాంలో అస్తవ్యస్త పాలన

(మొదటి పేజీ తరువాయి)

ధాన్యం కొనుగోళ్లలో అగ్రగామిగా నిలిచిందన్నారు. రైతుభరోసాకు రూ.13వేలకోట్లు, రైతుల రుణమాఫీకి రూ.21వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. %మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అవినీతికి ఆస్కారం లేకుండా పని చేయాలన్నారు. తప్పులు చేసే అధికారులు ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. గత పదేళ్లలో అధికారుల అలసత్వం, అవినీతి ఎక్కువగా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటిన్నంటినీ విడనాడాలని ఆయన స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వాటిని సక్రమంగా అమలు చేయడంలో కలెక్టర్లు ముఖ్యభూమిక పోషించాలని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో లేకపోయినా సన్నబియ్యం ఇస్తున్నందున ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టును చైనా త్రీ గోర్జెస్ డ్యామ్‌తో పోల్చిన కేటీఆం

(మొదటి పేజీ తరువాయి)

లండన్‌లో జరుగుతున్న 'బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025' సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడంలో తెలంగాణ ఎందుకు ముఖ్యం?' అనే అంశంపై ఆయన ప్రధాన ఉపన్యాసం చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మకమైన విధానాలను అనుసరించామని తెలిపారు. వివిధ రంగాల్లో చేపట్టిన మార్పులు, అనుసరించిన వ్యూహాలు, వాటి ద్వారా తాను పొందిన అనుభవాలు, ఆలోచనలను సభికులతో పంచుకున్నారు.



## పంజాగుట్ట ఫ్లైఓవర్‌పై

# వ్యక్తికి మూర్ఛ..

- కాన్వాయ్ ఆపి సాయం చేసిన మంత్రి సీతక్క
- హైదరాబాద్ పంజాగుట్ట ఫ్లైఓవర్‌పై స్పృహ కోల్పోయిన వాహనదారుడు
- వెంటనే స్పందించి కాన్వాయ్ నిలిపివేసిన మంత్రి సీతక్క
- బాధితుడికి స్వయంగా ప్రథమ చికిత్స అందించిన మంత్రి

హైదరాబాద్ నగరంలోని పంజాగుట్ట వద్ద శుక్రవారం సాయంత్రం ఒక సంఘటన చోటుచేసుకుంది. రాష్ట్ర మంత్రి సీతక్క తన మానవతా దృక్పథాన్ని మరోసారి చాటుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఒక వ్యక్తికి సకాలంలో సహాయం అందించి ఆదుకున్నారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం సాయంత్రం పంజాగుట్ట ఫ్లైఓవర్ మీదుగా వెళుతున్న ఒక వాహనదారుడు మూర్ఛ రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అదే సమయంలో అటుగా తన కాన్వాయ్‌లో ప్రయాణిస్తున్న మంత్రి సీతక్క ఆయనను గమనించారు. వెంటనే స్పందించి తన వాహనశ్రేణిని ఆపాలని ఆదేశించారు. వాహనం దిగి, అస్వస్థతకు గురైన వ్యక్తి వద్దకు చేరుకున్నారు. ఆ వ్యక్తి చేతిలో తాళం చెవులు ఉంచి, స్పృహలోకి వచ్చేంత వరకు ఆమె అక్కడే ఉన్నారు. తక్షణ వైద్య సహాయం కోసం అతన్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. మంత్రి హోదాలో ఉన్నప్పటికీ, కేవలం అధికారులకు సూచనలు ఇవ్వడమే కాకుండా, స్వయంగా బాధితుడికి సేవలు చేయడం పట్ల అక్కడున్న వారు హర్షం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇల్లు ఒక్కటేనా?

**● బొంతపల్లిలో అధికారులను గ్రామస్థుల బహిష్కరణ ● కమిటీ లేకుండా లబ్ధిదారుల ఎంపికపై విమర్శలు**






**గుమ్మడిదల, దీక్షిత:** గుమ్మడిదల పురపాలక సంఘ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. దాదాపు 10 వేల జనాభా కలిగిన ఈ మేజర్ గ్రామ పంచాయతీలో కేవలం ఒకే ఒక్క ఇల్లు మాత్రమే మంజూరు కావడంతో, భూమిపూజకు వచ్చిన అధికారులను గ్రామస్తులు బహిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, ఇతర గ్రామాల కంటే బొంతపల్లికి తక్కువగా ఇళ్లు మంజూరు చేయడం దుర్మార్గం. అనేక నిరుపేదులు ఉన్నా ఒక్క ఇల్లు మాత్రమే మంజూరు చేయడం అవమానమన్నారు. దీంతో గ్రామస్తులు కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.

**కమిటీ లేకుండానే లబ్ధిదారుల ఎంపికపై విమర్శలు:**

ఇందిరమ్మ కమిటీ అభిప్రాయం లేకుండానే లబ్ధిదారుల ఎంపిక జరగడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిటీ ఉందంటే ప్రజల సమస్యల్ని ప్రతిబింబించడానికే, వారి సూచన లేకుండా ఎంపిక చేయడం అన్యాయమని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపికను పునఃసమీక్షించాలన్నారు. కమిటీల అభిప్రాయాలతో పారదర్శకంగా ఎంపిక చేయాలని కోరారు. బొంతపల్లిలో అనేక అనాధలు, వృద్ధులు, ఒంటరి మహిళలు పూరి గుడిసెల్లో, శిథిల పెంకుటిళ్లలో నివసిస్తున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. ఇల్లు మంజూరుకు అన్ని అర్హతలు ఉన్నా ఒక్కటే మంజూరు కావడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నిరసనలో భాగంగా సురభి నాగేందర్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ఆలేటి సంజీవ రెడ్డి, శ్రీచూర్ణం చక్రపాణి, ఉప్పునూతల అశోక్ గౌడ్, పొన్నబోయిన లక్ష్మీనారాయణ, గారెలు మల్లేష్, మల్లన్న గారి శ్రీనివాస్, ఎల్లకొల్ల నరసింహులు, బిక్షపతి రెడ్డి, గిద్దె రాజు, సురభి వినోద్ గౌడ్, ఉప్పునూతల వినయ్, ఆటుగళ్ల సుధాకర్, ఎలా కోళ్ల లక్ష్మణ్, బయన్న శ్రీశైలం, సత్తారం ప్రభాకర్, తలుపుల శ్రీనివాస్, కూర శంకర్, ఎల్లకొల్ల మనీలా, జాంగిర్ బీ తదితరులు పాల్గొన్నారు.

# డాడీ.. డాటర్, సిస్టర్.. బ్రదర్: కవిత వ్యవహారంపై స్పందించిన కిషన్ రెడ్డి

**కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా అన్న కిషన్ రెడ్డి**

**అది వాళ్ల కుటుంబ సమస్య, బీజేపీకి సంబంధం లేదని స్పష్టీకరణ**

**డాడీ-డాటర్ గొడవ అది.. బీజేపీ నేతలు మాట్లాడొద్దని సూచన**

**పీఓకేను పాకిస్థాన్‌కు ఎవరిచ్చారని ప్రశ్న**



తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ వ్యవహారంపై కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి స్పందించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ మొత్తం వ్యవహారాన్ని కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత సమస్యగా అభివర్ణించారు. ఈ వ్యవహారంతో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. కవిత చుట్టూ నెలకొన్న వివాదాలపై కిషన్ రెడ్డి మాట్లాడుతూ, "ఇది పూర్తిగా డాడీ.. డాటర్, సిస్టర్.. బ్రదర్ మధ్య నడుస్తున్న సమస్య. వారి కుటుంబానికి సంబంధించిన వ్యవహారంలో, వాళ్లు ఆడుతున్న డ్రామాలో బీజేపీ భాగస్వామి కాదు, కాబోదు" అని తేల్చిచెప్పారు. ఈ అంశంపై బీజేపీ నాయకులు ఎవరూ స్పందించవద్దని కూడా ఆయన సూచించారు. తెలంగాణ ప్రజానీకానికి సైతం ఈ వివాదంతో ఎటువంటి సంబంధం లేదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేసేందుకు చర్చలు జరుగుతున్నాయన్న ప్రచారంపై కూడా ఆయన ఘాటుగా స్పందించారు. "అసలు ఎవరు ఎవరితో చర్చలు జరిపారో బహిరంగంగా వెల్లడించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి నిరాధార ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హితవు పలికారు.

**పీఓకేను పాకిస్థాన్‌కు ఎవరిచ్చారు?**

భారత సైన్యం సాధించిన విజయాలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం అత్యంత దురదృష్టకరమని జి. కిషన్ రెడ్డి అన్నారు. దేశమంతా గర్వపడే సైనిక చర్యలను ఒక పార్టీకి ఆపాదించడం సరికాదని హితవు పలికారు. సైన్యం సాధించిన విజయాలను దేశ ప్రజలందరూ పండుగలా జరుపుకుంటుంటే, రేవంత్ రెడ్డికి మాత్రం అవి బీజేపీ కార్యక్రమాలుగా కనిపించడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. "మన ఎంపీలు పార్టీలకు అతీతంగా ప్రపంచ దేశాల్లో పర్యటిస్తున్నారు. 'ఆపరేషన్ సిందూర్' వంటివి ఎందుకు చేపట్టాల్సి వచ్చిందో వివరిస్తున్నారు. ఇంతకీ, పీఓకేను పాకిస్థాన్‌కు అప్పగించింది ఎవరు?" అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి వల్లే పీఓకే అంశం ఇప్పటికీ రావణకాష్టంలా రగులుతూనే ఉందని ఆయన ఆరోపించారు.

గతంలో ఉగ్రవాదులు దాడులకు పాల్పడినప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు కేవలం సంతాప ప్రకటనలతో సరిపుచ్చాయని కిషన్ రెడ్డి విమర్శించారు. కానీ, నరేంద్ర మోదీ ప్రభుత్వం అలా వ్యవహరించలేదని, పాకిస్థాన్ భూభాగంలోకి ప్రవేశించి మరీ సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించిందని గుర్తుచేశారు. "పహల్గామ్ దాడి అనంతరం పాకిస్థాన్‌కు ఎలాంటి నరకాన్ని చూపించామో యావత్ ప్రపంచం చూసింది" అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ భద్రత, సైనిక చర్యల విషయంలో రాజకీయాలు చేయడం తగదని ఆయన సూచించారు.

## హైదరాబాద్ మధురానగర్‌లో భారీ అగ్నిప్రమాదం..

- ఏసీ కంప్రెషర్లు పేలి మంటలు!
- అపార్ట్‌మెంట్ 2వ ఫ్లోర్‌లో పేలిన ఏసీ కంప్రెషర్లు
- పెద్ద ఎత్తున చెలరేగిన మంటలతో దట్టమైన పొగలు
- ప్రాణభయంతో బయటకు పరుగులు తీసిన నివాసితులు
- ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది



హైదరాబాద్ నగరంలోని మధురానగర్‌లో శుక్రవారం సాయంత్రం ఒక అపార్ట్‌మెంట్‌లో అగ్ని ప్రమాదం సంభవించడంతో ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. మధురానగర్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లోని రెండవ అంతస్తులో గల ఏసీలకు సంబంధించిన కంప్రెషర్లు పేలిపోయాయి. ఈ పేలుడు ధాటికి మంటలు ఒక్కసారిగా ఎగిసిపడి ఫ్లాట్‌లోకి వ్యాపించాయి. ఆపై ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించడం ప్రారంభించాయి. మంటలు వేగంగా వ్యాప్తి చెందడంతో పాటు దట్టమైన పొగలు అపార్ట్‌మెంట్ మొత్తాన్ని కమ్మేశాయి. ఈ ఊహించని పరిణామంతో అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న వారు భయాందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో అర్థం కాని అయోమయ పరిస్థితిలో ప్రాణాలను కాపాడుకునేందుకు తమ ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కొందరు సహాయం కోసం కేకలు వేస్తూ ఆర్తనాదాలు చేశారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలు ఇతర అంతస్తులకు వ్యాపించకుండా నిరోధించే చర్యలు చేపట్టారు.

## హైదరాబాద్‌లో దారుణం..

**ప్రాణం తీసిన పార్కింగ్ గొడవ.. ఆలస్యంగా వెలుగులోకి ఘటన**

**హైదరాబాద్ చైతన్యపురి ఠాణా పరిధిలో ఘటన**

**కొత్తపేట వైష్ణవి రుతిక అపార్ట్‌మెంట్‌లో ఈ నెల 21న జరిగిన దారుణం**

**కారు పార్కింగ్ విషయంలో ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ.. ఒకరి మృతి**



హైదరాబాద్ చైతన్యపురి ఠాణా పరిధిలో దారుణం జరిగింది. అపార్ట్‌మెంట్‌లో పార్కింగ్ విషయమై జరిగిన గొడవ ఒకరి ప్రాణాలు తీసింది. కొత్తపేట వైష్ణవి రుతిక అపార్ట్‌మెంట్‌లో ఈ నెల 21న ఈ దారుణ ఘటన జరగగా, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళితే... ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లికి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన గంద్ర నాగిరెడ్డి కుటుంబంతో కలిసి 13 ఏళ్లుగా కొత్తపేటలోని వైష్ణవి రుతిక అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. ఆయన రియల్ ఎస్టేట్ వ్యాపారి. అదే అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ నంబర్-402లో అద్దెకు ఉంటున్న సూరి కామాక్షి ఇంటికి ఆమె అల్లుడు కృష్ణ జివ్వాజి వచ్చారు. ఆయన తన కారును అపార్ట్‌మెంట్ ఆవరణలో పార్క్ చేశాడు. గంద్ర నాగిరెడ్డి బయట నుంచి వచ్చి తన కారును కృష్ణ కారు వెనక నిలిపాడు. కృష్ణ జివ్వాజి తిరిగి వెళ్లేందుకు కిందికి రాగా... తన కారుపై గీతలు కనిపించాయి. అందుకు నాగిరెడ్డి కారణమని, వాచ్‌మెన్‌తో అతడిని కిందికి రప్పించి దాడి చేశాడు. దాంతో నాగిరెడ్డి చెవిలోంచి రక్తం, నోటిలోంచి నురుగ వచ్చి పడిపోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు.

# బీఆర్ఎస్‌తో పొత్తు మాకేం అవసరం?..

- **బీజేపీ నేత రఘునందన్ రావు**
- **తెలంగాణ వచ్చాక కేసీఆర్ కుటుంబ ఆస్తులు మాత్రమే పెరిగాయని విమర్శలు**
- **పెయిడ్ ఆర్టిస్టులతో తప్పుడు ప్రచారం చేయిస్తున్నాడంటూ కేటీఆర్ పై ఆరోపణలు**



బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేసే ప్రయత్నం జరిగిందని, ఇందుకోసం చర్చలు జరిపారని ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు తాజాగా స్పందించారు. బీఆర్ఎస్ కుటుంబ కలహాలలోకి కవిత బీజేపీని లాగుతోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ లో ప్రస్తుతం కవిత చెల్లని రూపాయిగా మారారని విమర్శించారు. ఆ పార్టీలో, కేసీఆర్ కుటుంబంలో జరుగుతున్న అంతర్గత గొడవలలోకి కవిత బీజేపీని లాగుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం బీజేపీకి ఎంతమాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు. బీజేపీ అధిష్టానం కానీ, రాష్ట్ర నాయకత్వం కానీ ఆ దిశగా ఎలాంటి చర్చలు జరపలేదని రఘునందన్ రావు తేల్చిచెప్పారు. ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై స్పందిస్తూ.. బీఆర్ఎస్ లో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, సోషల్ మీడియాలో తన వ్యక్తిత్వ హననం జరుగుతోందని కవిత ఆరోపించిందని గుర్తుచేశారు. ఈ ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఈ ఆరోపణలపై విచారణ జరిపించాలని కోరారు. కవిత వ్యక్తిత్వహననానికి పాల్పడుతుంది ఎవరనేది తేల్చాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పెయిడ్ బ్యాచ్ ను మెయింటెయిన్ చేస్తున్నారని రఘునందన్ రావు ఆరోపించారు. దాదాపు 20 యూట్యూబ్ ఛానల్స్ కు కేటీఆర్ జీతాలు ఇస్తున్నారని, తన పత్రికలోనూ తప్పుడు కథనాలను ప్రచురించేలా చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో బీజేపీ మినహా దాదాపు అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకుందని రఘునందన్ రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ తో అంటకాగుతూ 2014 లో ఆ పార్టీని విలీనం చేసేందుకు కేసీఆర్ ప్రయత్నించారని గుర్తుచేశారు. కుటుంబం మొత్తం ఢిల్లీకి వెళ్లి సోనియా గాంధీ కాళ్లపై పడ్డారని చెప్పారు. బీఆర్ఎస్ వల్ల తెలంగాణ ప్రజలకు రూపాయి ప్రయోజనం కూడా లేకుండా పోయిందని చెప్పారు. అమరవీరుల కుటుంబాలకు సైతం రూపాయి కూడా దక్కలేదని రఘునందన్ రావు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేవలం కేసీఆర్ కుటుంబ ఆస్తులు మాత్రమే పెరిగాయని ఆరోపించారు.

## తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కీలక నిర్ణయం

**డిగ్రీలో కనీసం 75 శాతం హాజరు లేకుంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ కట్**

**ఏడు సంప్రదాయ యూనివర్సిటీల వీసీల సమావేశంలో నిర్ణయం**

**దీంతో కొంతమేర విద్యానాణ్యత పెరుగుతుందని వీసీల అభిప్రాయం**

తెలంగాణలో డిగ్రీలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై డిగ్రీలో కనీసం 75 శాతం హాజరు లేకుంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందేందుకు అర్హత ఉండదని ఉపకులపతుల భేటీలో నిర్ణయించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ బాలకిష్టారెడ్డి ఆధ్వర్యంలో ఏడు సంప్రదాయ యూనివర్సిటీల వీసీల సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో డిగ్రీలో కనీసం 75 శాతం హాజరు లేకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత లేదని గతంలోనే ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయన్నారు. కానీ, అవి అమలు కావడం లేదని ఉపకులపతులు ప్రస్తావించారు. ఈసారి తప్పకుండా హాజరును ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ముడిపెట్టి ఆ ఆదేశాలను అమలు చేయాలని నిర్ణయించారు.



## రహదారుల నాణ్యతలో రాజీ పడేది లేదు

పటాన్చెరువు తాలూకాలో చేపడుతున్న రహదారుల నిర్మాణ పనుల పరిశీలన

పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి:

తెలంగాణ రాష్ట్ర మే 30: సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు జిహెచ్ఎంసి పరిధిలోని కాలనీలలో చేపడుతున్న రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో కోటి 55 లక్షల రూపాయలతో చేపడుతున్న సిసి,బిటి రోడ్డు నిర్మాణం పనులను ఆయన స్వయంగా పరిశీలించారు.రోడ్ల నిర్మాణ సమయంలో నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రమాణాలకు భిన్నంగా రోడ్డు నిర్మాణం జరిగితే సంబంధిత కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసి.. ప్రజలకు అందుబాటులోకి తీసుకునే రావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ శివకుమార్ పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న సర్పంచ్ కుర్చీలో కూర్చున్న కుక్క....

### ఇప్పటికైన సర్పంచ్ ఎన్నికలు పెట్టాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్ల సెటైర్లు వేస్తున్న జనం



నిర్మల్ జిల్లా : నిర్మల్ జిల్లా కడెం మండలం ధర్మాజీపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులు ఒక కార్యక్రమం నిర్వహించగా, సర్పంచ్ లేకపోవడంతో ఖాలిగా ఉన్న కుర్చీలో కూర్చున్న శునకం దీంతో సర్పంచ్ కుర్చీలు ఖాలిగా ఉండి కుక్కలు కూర్చుంటున్నాయని, ఇప్పటికైనా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ప్రజలు....

## పేదల కల సహకారమైన వేళ ఇంద్రమ్మ గృహాలకు శంకుస్థాపన

తెలంగాణ కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చిన మాట ప్రకారం ఇంద్రమ్మ గృహాలు

ప్రతి పేదవాడికి చెందాలనే దిశగా ప్రజలకు లబ్ధి పొందే విధంగా ఇందిరమ్మ గృహాల నిర్మాణం

జిన్నారం మండల ఎంపీడీవో అరుణ

కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కోరబోయిన నరేష్



**తెలంగాణ:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం జిన్నారం గ్రామపంచాయతీకి సంబంధించి తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి ఇంద్రమ్మ గుహల నిర్మాణం కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ జిన్నారం ఎం.పి.డి.ఓ. అరుణ, హౌసింగ్ ఏ.ఈ సజల, జిన్నారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ లబ్ధిదారులకు గృహ నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా సాంక్షన్ అయిన ప్రొసీడింగ్ ను లబ్ధిదారులకు అందించడం జరిగింది, అలాగే గృహ నిర్మాణం చేపట్టే విధానాన్ని పూర్తి విషయాలు పద్ధతులు లబ్ధిదారులకు వివరించడం జరిగింది, అనంతరం జిన్నారం మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో అరుణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అర్హులైన పేదలకు ఇంటి నిర్మాణం చేసుకోవడానికి ప్రొసీడింగ్స్ అందించడం జరిగిందని, లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇంటి నిర్మాణం చేసుకొని సుఖ సంతోషంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్షిస్తుందని తెలియజేయడం జరిగింది, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జిన్నారం మండల యువ నాయకుడు కోరబోయిన నరేష్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు ఉండడానికి గూడును నీడను ఇచ్చి పేదల కన్నీటి నీ తూడ్చి వారి ముఖంలో చిరునవ్వును చూడాలని సంకల్పంతో ఇంద్రమ్మ గృహాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినిగం చేసుకొని గృహ నిర్మాణం చేసుకోవాలన్నారు.

# గంగారంలో రాష్ట్ర మంత్రివర్యులు డా.ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదగా ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం

తెలంగాణ రాష్ట్ర వజ్ర భారతి న్యూస్ మే30 తెలంగాణ రాష్ట్ర బ్యూరో: డా.ఏర్పుల శ్రీనివాస్:

ములుగు నియోజకవర్గ గంగారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డా.అనసూయ సీతక్క చేతుల మీదగా



గంగారం మండల కేంద్రంలోని సిద్ధబోయిన కోటమ్మ కు ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసి వారికి ఇవ్వడం జరిగింది. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ పేదల పెన్నిధి మన కాంగ్రెస్ ప్రభుత్వమని, ప్రతి పేదవాడికి గూడు నీడ ప్రభుత్వం ద్వారా కల్పించాలని సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మన ప్రియతమ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంకల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధికారులు, గంగారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, బ్లాక్ నాయకులు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ లు,బూత్ కమిటీ విభాగం నాయకులు, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు, కిసాన్ సెల్ విభాగం నాయకులు, కాంగ్రెస్ పార్టీ ఎన్ రోలర్స్, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, విద్యార్థి విభాగం నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ఎస్సీ ఎస్టీ బీసీ ఓసి మైనార్టీ సంఘాల నాయకులు, సోషల్ మీడియా విభాగం నాయకులు, పత్రికా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.

# గాంధీ కుటుంబం గురించి బీజేపీ నేతలు తప్పుగా మాట్లాడుతున్నారు

### నిజాయితీ త్యాగం ప్రేమ కలిగిన ఒకే నేత రాహుల్ గాంధీ.. టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**తెలంగాణ రాష్ట్ర:** టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రఘునందన్ రావు ఎంపీ గా నీకు గౌరవం ఇస్తాం కానీ లిమిట్స్ దాటి మాట్లాడుతున్నావ్.. కిషన్ రెడ్డి మొట్టికాయలకు రఘునందన్ మైండ్ బ్లాంక్ అయింది. 1885 లో కాంగ్రెస్ ఆవిర్భవించింది...బీజేపీ పుట్టింది 1980 .. కాంగ్రెస్ చరిత్ర కు బీజేపీ చరిత్ర కు వంద ఏళ్ళ తేడా ఉంది. బీజేపీ పుట్టి కేవలం 45 ఏళ్ళు అయింది, కాంగ్రెస్ కు బీజేపీ మునిమనవడి వయస్సు పార్టీ.మోతిలాల్ నెహ్రూ ,జవహర్ లాల్ నెహ్రూ ,ఇంధిరా గాంధీ ...వీరంతా స్వాతంత్ర్యానికి ముందు పుట్టిన వారే, మోడీ, కిషన్ రెడ్డి, బండి సంజయ్ , రఘునందన్ రావు స్వాతంత్యం తర్వాతే పుట్టారు. రఘనందన్ రావు చరిత్ర తెలుసుకో... రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయా నీది. చరిత్ర పై చర్చ చేసే దమ్ము ఉందా.. గాంధీ కుటుబం ఏలీన రోజు... బీజేపీ



లో ఇప్పుడు విమర్శిస్తున్న వారు ఇంకా పుట్టలేదు స్వాతంత్ర్య వచ్చిన నాడు పరిస్థితులు ఎలా ఉండెనో ఎవరికి తెలుసు. నెహ్రూ ప్రధాని అయిన తర్వాత 545 సంస్థానాలకు భారత్ లొ విలీనం చేసారు. మీకు ఎవరు దిక్కు లేక సర్దార్ పటేల్ మావాడు అంటున్నారు.. కాశ్మీర్ భారత్ నుంచి విడిపోకుండా నెహ్రూ కాపాడాడు.. బీజేపీ నేతలకు ఆదిత్య 369 సినిమా లోలాగ టైం మిషన్ లో వందేల్లు బ్యాక్ తీసుకుపోవాలి... బీజేపీ కి ఎజెండా లేదు... కాంగ్రెస్ సముద్రం లోని ఒక బిందె నీళ్లు తీసుకొని జీవిస్తున్నారు.. ఆ బిందె డు నీల్లే సర్దార్ వల్లబాయి పటేల్.. కొత్త కమిటీ ల కూర్పు చాలా అద్బుతంగా ఉంది . సామాజిక న్యాయం ప్రాధాన్యత ఇచ్చారు. పీఏసీ కమిటీ లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేరు పెడితే అయిపోతుండే.. జగ్గారెడ్డి కి ఏ కమిటీ లో ఇచ్చినా సంతోషమే.. గాంధీ భవన్ అటెండర్ పోస్ట్ ఇచ్చినా పనిచేస్తా.. జానారెడ్డి ఉన్న కమిటీ లో నాకు అవకాశం ఇచ్చారంటే నాకు ప్రమోషన్ ఇచ్చినట్లే.. అని మాట్లాడం జరిగింది.

# రాష్ట్రంలోనే గొప్ప టూరిజం ప్రాంతం గా పులి గుండాల

### ఎకో టూరిజం ప్రాజెక్టు సందర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

సత్తుపల్లి: పులిగుండాలా లో "ఎకో టూరిజం" ప్రాజెక్ట్ ఏర్పాటు చేయుటకు పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .సత్తుపల్లి నియోజకవర్గం :పెనుబల్లి మండలం పులిగుండాలా ప్రాజెక్ట్, కనిగిరి గుట్టలు మరియు విరభద్రస్వామి ప్రాచీన గుడి కట్టడాలు.. పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గం లోని పెనుబల్లి మండలం లో పులిగుండాలా ప్రాజెక్ట్, అక్కడే వున్న కనిగిరి గుట్టలు, విరభద్ర స్వామి ప్రాచీన గుడి కట్టడాలను పరిశీలించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎకో టూరిజం ఏర్పాటు చేయుటకు ఆ ప్రాంతాలని పరిశీలించి, అధికారులు తో పలు విషయాలు పై మాట్లాడిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ , మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం లో పులిగుండాల అటవీ ప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో



సహకారం తో రాష్ట్ర%శీ% లోనే ఒక గొప్ప టూరిజం ప్రాంతం గా తీర్చు దిద్దుతాము అని తెలిపారు... ప్రస్తుతం సుమారు 4.5 కోట్ల రూపాయలు తో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం అందించాబోతుంది అని తెలిపారు.. పర్యాటకులు 2,3 రోజులు ఇక్కడే వుండే విధంగా రూమ్స్, హెూటల్స్, ఆహ్లాద కరమైన ఏర్పాట్లు, బోటింగ్ ఏర్పాట్లు చెయ్యనున్ననట్లు తెలిపారు.. సత్తుపల్లి నియోజకవర్గం లో నీలాద్రి గుడి అటవీ ప్రాంతం కూడా మంచి టూరిజం ప్రాంతం గా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం తో ఏర్పాటు చేస్తాము అని ఎమ్మెల్యే రాగమయి తెలిపారు... సత్తుపల్లి నియోజకవర్గం ను సంక్షేమ అభివృద్ధి లో మరియు సత్తుపల్లి నియోజకవర్గం ను గొప్ప టూరిజం ప్రాంతం గా అభివృద్ధి చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రివర్యులు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు కు ధన్యవాదాలు తెలిపారు .కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం తో, ఎమ్మెల్యే గా మేము గెలిచాగా మా హయాంలో సత్తుపల్లి నియోజకవర్గం టూరిజం ప్రాంతం గా అభివృద్ధి చెందటం అదృష్టం అని తెలిపారు... ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మల్ ఖాన్, కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు, సత్తుపల్లి నియోజకవర్గం ప్రభుత్వ అధికారులు, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, ఫారెస్ట్ రెవిన్యూ వివిధ శాఖల అధికారులు, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,మరియు సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## అరెస్టులతో భయపడేది లేదు అన్న డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్



నల్గొండ జిల్లా: నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లోఈరోజు ఉదయం 8 గంటలకు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ను ముందస్తు అరెస్టు చేశారు. ఎందుకనగా తెలంగాణ రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా 4500 కోట్ల రూపాయల రియంబర్స్మెంట్, స్కాలర్షిపల బకాయిలు నిరుద్యోగ సమస్యలు అనేకం ఉన్నాయని దీనిపైన ధర్నా చేస్తారన్న ఉద్దేశం తోటి ఈ ధర్నాలో పాల్గొని ప్రభుత్వాన్ని ఎండగట్టి ప్రజలకు వివరిస్తే ప్రభుత్వము యొక్క బండారం బయటపడుతుందనే కారణం తోటి ముందస్తు అరెస్టు చేశారు. ఈ అరెస్టులకు భయపడేది లేదనీ, ప్రజా సమస్యల కోసం ,విద్యార్థి సమస్యల కోసం దేనికైనా సిద్ధమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

### పేదల ఆరోగ్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



**మెదక్ జిల్లా వజ్ర:** మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకా మే 30 శుక్రవారం రోజు పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసానిస్తుందని ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు, శుక్రవారం నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునితారెడ్డి శివంపేట మండలానికి చెందిన పలువురి లబ్ధిదారులకు మంజూరైన రూ:1,13,500/-ఒక్క లక్షా పదమూడు వేల ఐదు వందల రూపాయల చెక్కులను నాయకులు మర్రి మహేందర్ రెడ్డి కి అందజేశారు, ఈ కార్యక్రమంలో గూడూరు యాదా గౌడ్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,శ్రీశైలం యాదవ్, మహిపాల్ రెడ్డి , ఆనంద్ కుమార్ ,సమీర్ సాకేత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Edited,Printed,Publihed & Owned by Printed and Published by Mahesh Etabonia & Sandeep Velluri, on behalf of Deekshitha Media Network,HNO-14-249/1/37 Sai Nagar Colony,Medcha (V) Medchal (M)Medchal Malkajgiri -501401Published At 14-249/1/37 Sai Nagar Colony,Medcha (V) Medchal (M)Medchal Malkajgiri - 501401, Telangana State. Editor: Sandeep Velluri. Ph: +91 9908086026 , Ph: +91 8309983342 Source: https://www.epaperdeekshitha.com